క్లుప్తంగా

ఘనంగా పైడితల్లి జాతర


జాతరలో ఏర్పాటు చేసిన జెయింట్ వీల్

పొందూరు: పొందూరు పైడితల్లి అమ్మవారి జాతరకు రెండో రోజు సోమవారం భక్తులు పోటెత్తారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి అమ్మవారి ఆలయం వరకు ఏర్పాటు చేసిన లైటింగ్ భక్తులను ఆకట్టుకుంటుంది.

వైభవంగా నవగ్రహాల తిరువీధి


నవగ్రహ విగ్రహాలను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

నరసన్నపేట: స్థానిక ఉమామహేశ్వరాలయ ప్రాంగణంలో సోమవారం నుంచి నిర్వహించిన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సోమవారం శాస్త్రోక్తంగా విగ్రహాలకు గాంధీనగర్, మెయిన్‌స్ట్రీట్, కోవెల వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. విగ్రహ దాతలు మార్పు విజయకుమార్, అప్పలనాయుడుతోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో అధిక దిగుబడులు


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ ప్రతినిధులు

సరుబుజ్జిలి: నవధాన్యాల సాగు చేయడం వల్ల భూముల్లో సూక్ష్మజీవుల వృద్ధి చెంది భూమి సారవంతమై అధిక దిగుబడులు వస్తాయని కొత్తూరు డివిజనల్ యాంకర్ కె.బాబాజీ తెలిపారు. మండలంలోని పాలవలసలో నవధాన్యాలు సాగువల్ల కలిగే ప్రయోజనాలు గురించి రైతులు, మహిళా సంఘాల సభ్యులకు సోమవారం అవగాహన కల్పించారు. సర్పంచ్ గజ్జన మోహనరావు, సీఆర్పీ రమణమ్మ, ఐసీఆర్పీలు శ్రీదేవి, తిరుపతిరావు, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లిక



రంగవల్లిక వేస్తున్న ఉపాధ్యాయులు

సారవకోట: జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మండలంలోని అవలింగి జేబీటీ పాఠశాల ఉపాధ్యాయులు వేసిన రంగవల్లిక ఆకట్టుకుంది. నులి పురుగుల నివారణకు ప్రభుత్వం ప్రతిఏటా అందిస్తున్న మాత్రలు 19 ఏళ్లలోపు పిల్లలు, గర్భిణులు వేసుకోవాలని సూచిస్తూ ఈ రంగవల్లికను వేసినట్లు పాఠశాల డైరెక్టర్ మోహనగాంధీ తెలిపారు.

నేటినుంచి యోగా శిక్షణ

కొత్తూరు: మండలంలోని కర్లెమ్మ పంచాయతీ ఆఫీషియల్ కాలనీలో ఈ నెల 14 తేదీ నుంచి సిద్ధి సమాధి యోగాపై 12 రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ఈ మేరకు రాజు గురుజీ సోమవారం తెలిపారు. సాయంత్రం 6. 30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆహార అలవాట్లు, ప్రాణాయామంతో పాటు పలు రకాల అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షణలో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు సెల్ ఫోన్ 87900 08098 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

కల్యాణం.. కమనీయం


సుబ్రహ్మణ్య స్వామి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కొత్తూరు: పారాపురంలోని వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రతిష్ఠను ఆలయ నిర్మాణకర్త వూన్న కామయ్య దంపతులు సోమవా రం నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి కల్యాణాన్ని కామయ్య దంపతులు, కుటుంబ సభ్యులు ఘనంగా చేపట్టారు. పారాపురం, కొత్తూరు గ్రామాలకు చెందిన పలువురు దంపతులు పాల్గొన్నారు. అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.


నరసన్నపేట: క్యూలో ఉన్న ఓటర్లు


పొందూరు: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జీఆర్ రాధిక


పాతపట్నం: ఆల్ఆంధ్ర రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ శిబిరం వద్ద ఎమ్మెల్యే రెడ్డి శాంతి


పోలాకి: వైఎస్సార్‌సీపీ శిబిరాన్ని సందర్శించిన పోలాకి జెడ్పీటీసీ, బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య

పోలింగ్ ప్రశాంతం

- బారులు తీరిన ఓటర్లు
- ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు


ఆమదాలవలస: ఓటు వేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్


సారవకోట: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద బారులు తీరిన ఓటర్లు


పొందూరు: పట్టభద్రుల పోలింగ్ బూత్ నంబర్లను ఇస్తున్న పార్టీల ప్రతినిధులు


నరసన్నపేట: పోలింగ్ సమయం ముగిసే సరికి క్యూలో ఉన్న ఓటర్లు


ఆమదాలవలస: ఓటు హక్కు వినియోగించుకుంటున్న వైఎస్సార్‌సీపీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఓటర్లు ఆసక్తిచూపారు. నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద సోమవారం ఓటర్లు బారులు తీరారు. నరసన్నపేట, పాతపట్నం ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఓటింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ జీఆర్ రాధిక, సీఐలు, ఎస్‌ఐలు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. నరసన్నపేట మండలంలో 73 శాతం, సారవకోటలో 75.04 శాతం, పోలాకిలో 76.90 శాతం, జలుమూరులో 69.93, పాతపట్నంలో 71.41 శాతం, ఎల్.ఎన్.పేటలో 83.20 శాతం, మెళియాపుట్టిలో 75.82 శాతం, హిరమండలంలో 74.22 శాతం, కొత్తూరులో 64 శాతం , ఆమదాలవలసలో 73.19 శాతం, పొందురులో 72.78 శాతం, సరుబుజ్జిలిలో 71.04 శాతం, బూర్జలో 70 శాతం పోలింగ్ నమోదైంది.

– సాక్షి నెట్‌వర్క్


జలుమూరు: బాలికల ఉన్నత పాఠశాల వద్ద క్యూ కట్టిన ఓటర్లు


నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ శిబిరంలో కూర్చున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


నరసన్నపేట: తల్లిదండ్రులు ఓటు వేసేందుకు క్యూలో ఉన్న సమయంలో పోలింగ్ కేంద్రం బయట ఆడుకుంటున్న చిన్నారులు


నరసన్నపేట: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్ఈబీ అదనపు ఎస్పీ విజయ్ మణికంఠ


నరసన్నపేట: ఓటు వేసేందుకు వచ్చిన మహిళా పట్టభద్రులు


సారవకోట: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సూచనలిస్తున్న టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి


హిరమండలం: ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద క్యూలో ఉన్న ఓటర్లు


ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


బూర్జ: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు వచ్చిన దివ్యాంగుడు


సరుబుజ్జిలి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్ద వేచిఉన్న ఓటర్లు


నరసన్నపేట: ఓటు వేయడానికి వస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయుడు నర్సింగరావు


నరసన్నపేట: ఓటు వేయడానికి వచ్చిన అంధ ఉద్యోగి అప్పలనాయుడు


నరసన్నపేట: ఓటు వేసిన 84 ఏళ్ల విశ్రాంత ఉద్యోగి


మెళియాపుట్టి: వైఎస్సార్‌సీపీ శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి


కొత్తూరు: పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


బూర్జ: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద బారులు తీరిన ఓటర్లు


జలుమూరు: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యం, తదితరులు


కొత్తూరు: దివ్యాంగ ఓటర్‌ను ట్రైసైకిల్‌పై తీసుకువెళ్లడాన్ని పర్యవేక్షిస్తున్న సీఐ వేణుగోపాలరావు, ఎస్ఐ గోవింద


హిరమండలం: గుర్తింపు కార్డులను చూపిస్తున్న ఓటర్లు


పొందూరు: ఓటు వేసినట్లు చూపిస్తున్న జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు


ఆమదాలవలస: ఓటు వేసేందుకు క్యూలో వేచిఉన్న ఓటర్లు


పాతపట్నం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్న ఓటర్లు

నర్తు విజయంపై ధీమా


నరసన్నపేట: విక్టరీ సింబల్ చూపుతున్న కృష్ణచైతన్య, ఎంపీపీటీసీలు

నరసన్నపేట: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నర్తు రామారావు విజయం ఖాయమని పోలాకి, నరసన్నపేట జెడ్పీటీసీలు ధర్మాన కృష్ణచైతన్య, చింతు అన్నపూర్ణ, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. మరో అభ్యర్థి పోటీలో ఉన్నా నామమాత్రమేనన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోలింగ్‌కు నరసన్నపేట మండలానికి చెందిన ఎంపీటీసీలు అందరూ సోమవారం ఉదయం ఎంపీడీఓ కార్యాలయం నుంచి శ్రీకాకుళం తరలివెళ్లారు. వైస్ ఎంపీపీలు చింతల సత్యవతి, పాగోటి జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీటీసీ

సారవకోట: రెవెన్యూ డివిజన్ కేంద్రం టెక్కలిలో సోమవారం జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలానికి చెందిన ఎంపీటీసీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, వైస్ ఎంపీపీలు, ఎద్ల అసిరయ్య, గుణుపురం రామారావులతో 14 మంది వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు ఉన్నారు.


సారవకోట: ఓటు హక్కు వినియోగించుకున్న మహిళా ఎంపీటీసీలు

ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- ఓటు హక్కును వినియోగించుకోని ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు
- 99 శాతం పోలింగ్ నమోదు

టెక్కలి: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం టెక్కలి డివిజన్ పరిధిలో గల జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎక్స్ అఫీషియో సభ్యులంతా టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డివిజన్ పరిధిలో టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట, హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట తదితర మండలాల పరిధిలో గల 9 మంది జెడ్పీటీసీలు, 151 మంది ఎంపీటీసీలతో పాటు పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు మాత్రం తన ఓటు హక్కును వినియోగించుకోలేదు. మొత్తం 161 మంది ప్రజాప్రతినిధులు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు, జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ తదితరులు టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో గల పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. మొత్తం 99 శాతం పోలింగ్ నమోదైంది.

ముత్యాలపోలమ్మ.. చల్లగా చూడమ్మా..


ముత్యాల పోలమ్మ గ్రామదేవత చీరలు వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

మెళియాపుట్టి: చాపరలోని గ్రామదేవత ముత్యాల పోలమ్మ ఆరో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ కలసి దీపారాధన, హోమాలు చేశారు. పోలమ్మతల్లి గ్రామాన్ని చల్లగా చూడాలని ప్రజలు కోరుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. సంవత్సర కాలంగా పోలమ్మతల్లికి ప్రజలు అందించిన సుమారు 500 చీరలను వేలంపాట వేశారు. ఆ మొత్తాన్ని ఆలయ ఖర్చులకు ఉపయోగిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ బోసిరామారావు, గ్రామ ప్రజలు పోలినాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.


పూజలందుకుంటున్న ముత్యాలపోలమ్మ